31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 12 నవంబర్ 2025 పేజీలు : 8

### అందెశ్రీ పాడె మోసిన

## సీఎం రేవంత్ రెడ్డి మంత్రి అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 11 :** ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ అంత్యక్రియల్లో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని అందెశ్రీ పాడె ను మోసి అభిమానం చాటు కూన్నారు. లాలాపేట్ జయశం కర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు జరిగిన అంతిమయాత్ర లో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, జూపెల్లి శ్రీష్ణ రావు,ల తో కలిసి పాల్గొన్నారు.ప్రభుత్వ లాంచనాల ప్రకారం అందెశ్రీ కి అంత్యక్రియలు జరుగగా, రాష్ట్ర నాయకులు, ప్రముఖ సాహితీ వేత్తలు అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- ◆పార్టీలకు అతీతంగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా
- ◆నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 :** జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పార్టీలకు అతీతంగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని నిజామాబాద్ ఎంపి ధర్మపురి ఆర్వింద్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ ) సమావేశాన్ని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. దిశ కమిటీ చైర్మన్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి ఆర్వింద్ ముఖ్య అతిధిగా హాజరై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూఐడిఎఫ్, ధాన్యం కొనుగోళ్లు, అమృత్ 2.0, సిఎం సూర్య ఘర్, ముద్రలోన్, స్త్రీనిధి, సిఎం విశ్వకర్మ, సిఎం ఈజిపి, సిఎం ఎఫ్ఎంఎఫ్, నేషనల్ హెల్త్ మిషన్, గ్రామీణ సడక్ యోజన, ఎన్ఎల్ఎం, ఎన్ ఎఫ్బిఎస్ పలు కేంద్ర పథకాలపై దిశ కమిటీ సభ్యులు ఏ. భిక్య నాయక్, వడ్డె పెల్లి శ్రీనివాస్, పాత రమేష్, ఎర్ర లక్ష్మిలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా దిశ కమిటీ చైర్మన్, ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీకి చెందిన వారైనా, ఎవరైనా జిల్లా అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని ఎంపి అరవింద్ అన్నారు. మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని, ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల కు నవోదయ గురుకుల పాఠశాల మంజూరుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమౌతుందని రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి ఎంపి అరవింద్ ను పలుమార్లు కలిసి అనేక అభివృద్ధి పనుల కోసం చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్ల లక్ష్యాన్ని మించి సాధించానని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ దిశ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే, కమిటీ సభ్యులు తెలిపిన కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా మంజూరైనా అభివృద్ధి పనులు జిల్లా అధికారులందరూ సమన్వయంతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. దిశ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులకు ఉందని తెలిపారు. జిల్లాలోని 5 మున్సిపల్ పరిధిలో లో గల పలు అభివృద్ధి పనుల సమస్యల పై అధికారులతో సమీక్షించారు. ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ పంట అధికంగా పండిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో తగిన వసతులు కల్పించాలని

2లో

### అంగన్వాడీ చిన్నారులను

## సొంత పిల్లలుగా చూసుకోవాలి

- ◆కేంద్రాలను మరింతగా అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి
- ◆విద్యార్థులను ఆకట్టుకున్న రీతిలో సెంటర్ల నిర్వహణ తీరు ఉండాలి
- ◆స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 11 :** అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులను తమ సొంత పిల్లలుగా చూసుకుంటూ అత్యుత్తమ సేవలు అందించాలని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన లో భాగంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారుల బరువు,రిజిస్టర్లను పరిశీలిం చటంతో పాటు ప్రీ స్కూల్ పిల్లలతో సంభాషించారు ప్రీ స్కూల్ ఆక్టివిటీని పరిశీలించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు పని తీరు అద్భుతంగా ఉందని

2లో

## ప్రణాళిక ప్రకారం చదివి..ఉన్నత స్థానాలకు ఎదగాలి

- ◆విద్యతోనే మార్పు సాధ్యం
- ◆ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్
- ◆టీఎంఆర్ఈఐఎస్ విద్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు
- ◆అలరించిన విద్యార్థుల నృత్యాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 :** విద్యార్థినులు ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా తంగళ్లపల్లి టీఎంఆర్ఈఐఎస్ విద్యాలయం మంగళ వారం ఘనంగా నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, బాలకార్మిక నిర్మూలన అంశాలపై ప్రదర్శన ఆకట్టు కుంది.ఈ సందర్భంగా ఇంటర్ విద్యా ర్థులు ఏమి చదువుతున్నారు? తర్వాత ఏమి చదువుతారు? వారు ఆసక్తి ఏంటి? అని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు.పలువురు టీచర్లకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ను నిర్వాహకులు సన్మానిం చారు.ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిని నిత్యం తమ విద్యాల యంలోని లైబ్రరీలో బుక్స్,దిన పత్రికలు చదవాలని సూచించారు.సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని పిలుపు ఇచ్చారు.విద్యార్థిని కుటుంబ నేపథ్యం ఎలా ఉన్నా సరే అత్యున్నత లక్ష్యంతో ముందుకు

2లో

## కలెక్టర్ ఆదేశాలతో డిజిటల్ సర్వే



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, నవంబర్ 11 :** జగిత్యాల జిల్లా కేంద్రం లోని సర్వే నెంబర్ 138లో గల 20 గుంటల ప్రభుత్వ భూమి ఆక్రమణపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఫిర్యాదు చేయడం, ఈ భూమి విషయంలో పలు ఆరోపణలు రావడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఈస్థలాన్ని డిజిటల్, జిపిఆర్ఎస్ ద్వారా సర్వే నిర్వహించారు.రెండు రోజుల క్రితం అధికారులు, సర్వే నెంబర్ లో సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ ద్వారా సర్వే నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్,సర్వే డి.ఐ ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 138ను డిజిటల్ సర్వే చేపట్టారు.సర్వే డి.ఐ, విఠల్, టిపి ఓ శ్రీనివాస్, రెవిన్యూ,మున్సిపల్ సిబ్బంది జిపిఆర్ఎస్ ద్వారా సర్వే నిర్వహించారు.

## నిరుపేద యువతుల వివాహానికి సహాయం



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 11 :** రాయికల్ పట్టణానికి చెందిన మ్యాకల గంగాధర్ సుజాత దంపతుల కుమార్తె గంగ, ఎండపల్లి గ్రామానికి చెందిన సామల సత్యనారాయణ కళావతి దంపతుల కుమార్తె భావనల వివాహానికి జగిత్యాల శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. మంగళవారం వీరి వివాహాలకు తమ వందుగా ఒక్కొక్కరికి రూ.18వేల విలువగల బంగారు మంగళసూత్రం, వెండి మట్టెలు, పెళ్లిచీర, మంగళహారతి సెట్, కన్యాదాన తాంబూలం, సిల్ సామాగ్రి, బియ్యం తదితర వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, ఎర్ర సత్తయ్య, పిప్పరి ఆంజనేయులు, మల్లేశం, రాజశేఖర్. అర్చన, అత, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం చదివి..
## ఉన్నత స్థానాలకు ఎదగాలి

**మొదటి పేజీ తరువాయి...** వెళ్లాలని సూచించారు.విద్యతోనే వ్యక్తిగత, సామాజిక మార్పు సాధ్యమని పేర్కొన్నారు. పలు ఉదాహరణలు వివరించారు. మంచిగా చదివే వారికే ఉన్నత అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అన్ని తరగతుల సిలబస్ ఫిబ్రవరిలోగా పూర్తి చేయాలని, గత పది సంవత్సరాల బోర్డ్ పరీక్ష పేపర్స్ తీసుకొని, ఫైనల్ పరీక్ష వరకు సాధన చేయించాలని ఆదేశించారు. ఈ విద్యాలయం నుంచి విద్యార్థులు వచ్చే ఏడాది పలు జాతీయ విద్య సంస్థల్లో సీటు సాధించాలని ఆకాంక్షించారు.ప్రతి విద్యార్థిని మంచిగా విద్యను అభ్యసించి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్ తదితర వృత్తులు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని సూచించారు. ఇష్టపడి చదివి.. ప్రతి సబ్జెక్టులో రాణించాలని, పోషకాహారం నిత్యం తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, తహసీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ ఉర్సా ఫాతిమా. మైనార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కండ్లపల్లిలో పంటకోత ప్రయోగాలు



**చురకలు విలేకరి,బీర్పూర్, నవంబర్ 11 :** బీర్పూర్ మండలంలోని కండపల్లి గ్రామంలో పత్తి, వరి పంటలో దిగుబడిని అంచనా వేయడానికి పంటకోత ప్రయోగాలు చేపట్టినట్లు మండల వ్యవసాయాధికారి ఎన్.తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకోత ప్రయోగాల ఆధారంగా గ్రామ దిగుబడి,మండల దిగుబడి,జిల్లా,రాష్ట్ర దిగుబడులు అంచనాలు తయార చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారులను సొంత పిల్లలుగా చూసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...** పేర్కొన్నారు. విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో అంగన్వాడీ కేంద్రాలను తయారు చేయాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు,గర్భిణులు,బాలింతలు, ఆరోగ్య వంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల సేవలను గర్భిణీలు బాలింతలు , కిషోర్ బాలికలు చేసుకోవాలని కోరారు. విద్య రంగంలో అంగన్వాడీ కేంద్రాలే తొలిమెట్టు అని ఇవి బాగా పనిచేస్తాయని,పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.పిల్లలతో అదనపు కలెక్టర్ కాసేపు ముచ్చటించి వారికి అందిస్తున్న పౌష్టికాహారం ఆహారం వివరాలను సిబ్బంది నుంచి తెలుసుకున్నారు.అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యాభోదనలు , రైమ్స్ అదనపు కలెక్టర్ ఆలకించారు. ఈ సందర్భంగా పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ విద్యార్థిని విద్యార్థుల సామర్థ్యాలను గమనించారు.పాఠశాల పరిసర ప్రాంతాలను కలియతిరిగి డ్రింకింగ్ వాటర్,కిచెన్ షెడ్,ఇతర సౌకర్యాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగిన సూచనలు చేశారు. గ్రామంలో పారిశుద్ధ పనులను పకడ్బందీగా నిర్వహించాలని మురుగు కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలనీ సూచించారు. తీసిన చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు తరలించాలనీ,దోమల వ్యాప్తిని నివారించేలా ప్రజలకు అవగాహన కల్పించాలనీ, వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలనీ అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** తెలిపారు. అదేవిధంగా అవసరమైన చోట నూతన కొనుగోళ్ల కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో అమృత్ 2.0 ఎంపికైన 5 మున్సిపల్ పరిధిలో గల నీటి వసతులపై సమావేశంలో కమిటీ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానం తెలిపారు. ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సోలార్ పథకం ద్వారా జిల్లాలో 174 మంది 1.33,44,000 రూపాయల అబ్ది పొందారని, జిల్లాలో 23 గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లాలో రూ.285 కోట్లు మంజూరై 34,249 నుంది అబ్దిదారులు ప్రయోజనం పొందారని తెలిపారు. రూ.50,000 నుండి రూ.20 లక్షల వరకు జామీను లేకుండా లోన్లు అంద జేస్తున్నామని తెలిపారు. బ్యాంకులు అర్హత మరియు ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలను పరిశీలించి హాసిల్ ఫ్రీ విధానంలో నుంజూరు చేస్తున్నారని, కొన్ని కేసుల్లో సిబిల్ స్కోర్ తక్కువగా ఉండటం వల్ల తిరస్కరణలు జరుగుతు న్నాయని తెలిపారు.పీఎం విశ్వకర్మ యోజన లో



లోన్ మంజూరులో సహకారం లేని అంశాన్ని గమనించా మని తెలిపారు. అన్ని బ్యాంకులకు అర్హులైన కస్టమర్లకు త్వరితగతిన లోన్లు మంజూరు చేయాలని సూచించారు. కస్టమర్ల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఏదైనా శాఖల స్థాయిలో ఆలస్యం జరిగితే, శాఖాధిపతులతో వ్యక్తిగతంగా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 8 ప్రాథమిక ఉప కేంద్రాలు 16 ఆయుష్మాన్ భారత్ కింద 3,48,605 తో 105 శాతం టార్గెట్ సాధించారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు. 12 రోడ్డులు, 5 బ్రిడ్జి ఆకు సంబంధించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. 157 దరఖాస్తులకు గాను 42 రుణాలు అందించగా మిగతావి పరిశీలనలో ఉన్నాయని, 191 మంది దరఖాస్తులు రాగా 167 మంది లబ్దిదారులకు 26,60,000 రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి 45 దరఖాస్తులు రాగా పరిశీలనలో ఉన్నవని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, రాజా గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.





# పేరెంట్స్ కమిటి చైర్మన్ దార మధుకు ఘన సన్మానం

### -మంథని ప్రిన్సిపాల్ శ్రీనాథ్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 11 :** మంథని పట్టణం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల బాలురులో ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అధ్యక్షతన ఈ నెల 10న విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఇటీవల 11 వ కాళేశ్వరం జోనల్ స్థాయి జోనల్ మీట్ ఆటల పోటీలు జాకారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలురు గురుకుల పాఠశాల కళాశాల లో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ.... జాకారంలో జరిగిన జోనల్ ఆటలకు గత సంవత్సరం, ఈ సంవత్సరం పేరెంట్స్ కమిటి చైర్మన్ క్రీడలకు హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.అయితే 11 గురుకులాల క్రీడాకారులు హాజరు కావడం జరిగినది. గతంలో గాని, ఈ



సంవత్సరం గాని ఏ పాఠశాల పేరెంట్స్ కమిటి వారు ఎవరు రాలేదన్నారు. కానీ మన మంథని గురుకుల పేరెంట్స్ కమిటి చైర్మన్ హాజరు కావడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఆయనకు మన గురుకుల పాఠశాల నుంచి ఘన సన్మానం చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు అండగా ఉంటూ అటు చదువైన, ఆటలైన అన్నింట్లో ప్రోత్సహిస్తున్న దార మధు సేవలు గొప్పవి అన్నారు.అలాగే విద్యార్థులకు,ఉపాధ్యాయులకు సమస్యలు వచ్చిన అండగా ఉంటు ప్రభుత్వంతో,మంత్రులతో మాట్లాడు తూ..వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి పేరెంట్స్ కమిటి చైర్మన్ గురుకులాల్లో ఉంటే ఆ పాఠశాల కళాశాలలు అభివృద్ధి బాటలో ముందు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవి, సీనియర్ అధ్యాపకులు సరిత, పి డి రమేష్, పి ఈ టి పుష్పలత, బోధన, బోధనేతర, పేరెంట్స్ కమిటి సహాయకార్యదర్శులు జంజర్ల శ్రీనివాస్, నల్లి సతీశ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖలోఉన్న...కానరాని కనీస వసతులు ?

**-గోదావరి చెంత సమస్యల చింత**
**-శ్రీమల్లికార్జున గంగామాత ఆలయం వద్ద వసతులు కరవు**
**-గోదావరి వచ్చే భక్తులకు తప్పని తిప్పలు**
**గోదావరి ఉధృతితో భారీగా జరిగిన నష్టం**
**-పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (11) :** పుణ్యసాన్నలు, గోదవరి నదిలో తర్పణాలు తదితర పుజాకార్యక్రమాలు చేసుకునేందుకు భక్తులు వేలదిగా వచ్చె పుష్కర ఘాట్ దేవదాయశాఖలో ఉన్న కనిస వసతులు లేక భక్తులు తిర్వ ఇక్కట్లు పడుతున్నారు .జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ఎర్దండి గ్రామ శివారులో ప్రవహించే గోదావరి నది ప్రసింది గాంచిన పుష్కర ఘాట్, గంగామాత ఆలయం,శివపార్వతుల విగ్రహాలు ఉన్నాయి.ఇక్కడ కనుక వసతులు కరువవడంతో భక్తులకు ఇబ్బందులు తప్పటం లేదు.నిథ్యం గోదావరి వద్దకు వివిధ జిల్లాల నుంచి ప్రతీ సోమవారం, బుధవారం, శుక్రవారం మొక్కు లు చెల్లించుకునేందుకు వేలది మంది భక్తులు వస్తారు.ఇక్కడ దేవాదాయ శాఖ అధికారులు సరైన వసతులు కల్పించక పోవడంతో భక్తులు నానాతంటాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్నేళ్లుగా భక్తులకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వసతులు కల్పించి వివిధ రకాల టికెట్లతో వచ్చే ఆదా యాన్ని గ్రామాభివృద్ధి కమిటీ తీసుకు నేది.2007లో ఈ పుణ్యక్షేత్రాన్ని దేవాదాయ శాఖ అదినంలోకి తీసుకుంది. అప్పటి నుంచి భక్తు లకు సరైన వసతులు కరువయ్యాయి. 2015లో గోదావరి నది పుష్కరాల సందర్భంగా ప్రభుత్వం పుష్క రఘాట్లు, భక్తులు స్నానాలు చేసేందుకు గాను ప్రత్యేకంగా షవర్లను ఏర్పాటు చేసింది .స్త్రీలు బట్టలు మార్చుకునేందుకు తాత్కాలికంగా గదులు ఏర్పాటు చేసింది. నూతనంగా గంగామాత ఆలయాన్ని నిర్మించారు.

**కనీస వసతులు కరువు....**



పుణ్య స్నానాల కోసం వచ్చిన భక్తులకు కావలసిన షవర్లు లేక స్నానాలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. స్త్రీలు బట్టలు మార్చుకునేందుకు గదులు లేక నానాతంటాలు పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.ముత్రశాలలు,బాతురూంల ు,వంటలు చేసుకోవటం కోసం గదులు,తాత్కాలిక షడ్లు,త్రాగు నిటీవసతి లేక భక్తులు తిర్వ ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ చెత్తచెదారాన్ని కూడ తొలగించే వారు లేక శుక్రవారం వచ్చి మెక్కలు చెల్లించుకునే వారికి ఘట్ ప్రాతం అపరిశుభ్రతగా మారుతుంది.

**ప్రతి సోమ,బుధ,శుక్ర వారలలో భక్తుల తాకిడి...**

గోదవరి నది తిరం లోకి పుణ్య స్నానాలు చేసి గంగమ్మ కు మెక్కలు చెల.లించుకోవటం కోసం ప్రతి సోమవారం, బుధవారం, శుక్రవారం వందలాది మంది భక్తులు విచ్చెసి మెక్కులు చెల్లించుకుంటున్నారు.భక్తులకు కనిస సౌకర్యలు చేయమని పలుమార్లు అదికారులను కోరిన వసతులు ఎర్పాటు కావడం లేదు.

**భారిగ దేవాదాయశాఖ అదాయం...**

గోదావరి నదికీ ప్రతి సోమ,బుధ, శుక్ర వారాల్లో భక్తులు మెక్కలు చెల్లింపు కోసం వచ్చెక్రమంలో వాహనాల పార్కింగ్ కోసం రూ.20 నుంచి 30 వరకు,గోదావరి లో తెప్పలు 50 ,మేకలు కోయడానికి రూ.100, కేశఖండనానికి రూ.100 లతో పాటు లడ్డు, ఐస్ క్రిమ్,కోబ్బరి కాయలు తదితర పుజసామగ్రి దుకాణ లకోసం టెండర్లు వేసి అదయవనరులను సృష్టించుకుంటున్నారు.

**గోదావరి ఉధృతికి భారీగా నష్టం....**

ఇటివల వర్షాకాలంలో భారీ వర్షాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు భారిగ వరదనీరు రావటం తో దిగువన ఉన్న గోదావరినదిలోకి లక్షల క్యూసెక్కుల నీటిని వదలడంతో గోదావరి వద్ద వరద ఉధృతికి భారీగా నష్టం వాటిల్లింది. గంగామాత ఆలయం వద్ద నిర్మించిన మినీ వాటర్ ట్యాంకులు కొట్టుకుపోయాయి. భక్తుల కోసం నిర్మించిన గదులలో కిటికిలు సైతం వరదలో కొట్టుకపొయాయి.పుష్కర ఘాట్లకు వచ్చే రోడ్డు ధ్వంసమైంది.తాగునీటికి కూడా భక్తులు అవస్థలు పడుతున్నారు. ప్రతీ ఏడాది గోదావరి వద్ద ఉన్న గౌరి శంకరుల కల్యాణం గ్రామస్తులు,గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలకు ముందే దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకుని భక్తులకు కాలహావలసిన వసతులు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

**శ్రీ మల్లికార్జున గంగామాత ఆలయనికీ కమిటీ...**

గోదవరి నది తిరం లో ఉన్న మల్లికార్జున స్వామి అలయం కు ఎప్రిల్ నెలలో దేవాదాయ శాఖ పరిదిలో ఉన్న శ్రీ మల్లికార్జున గంగామాత ఆలయ కమిటీ చైర్మన్ గా నాచుపల్లి రాజ్ కుమార్ చైర్మన్ గా ,సభ్యులు గా గన్నారపు భాగ్యలక్ష్మి ,గుజ్జుల శ్రీనివాస్ , చిరుకూరి నడిపి రాజన్న , సేర గంగాధర్ ప్రమాణ స్వీకారం జరిగింది.అప్పటి నుండి గోదావరి చెంత ఉన్న సమస్యలను ఉన్నత అదికారుల దృష్టికి తిసుకెల్లిన పనులు జరగలేదు.

**అభివృద్ధి కోసం కోంత మేర పనులు...**

ఇటివల కురిసిన భారివర్షలతో నదితిరం లో వరదలతో తెగిపోయిన రోడ్ల ను పాలకవర్గం రెండు రోజులు గా యంత్రల సహయం తో మెరం పోస్తు,చదను చేయిస్తుంది. డిసెంబర్ లో 09 న జరిగే మల్లికార్జున స్వామి జాతర ఎర్పాట్లా కోసం ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు కమిటీ సభ్యులు పెర్కొన్నారు.

**ఘట్ లద్ద వసతులు కల్పించాలి బసెట్టి రాజేంధర్....ఎర్దండి**



గోదావరికి వివిధ జిల్లాల నుంచి అనేక మంది భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ముఖ్యం గా స్త్రీలు గోదావరిలో స్నానలు ఆచరించి బట్టలు మార్చుకునేందుకు వసతులు లేవు. దీంతో స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారు. స్త్రీలు బట్టలు మార్చుకునేందుకు,ముత్రశాలలు,తాగునీటీ సౌకర్యం ఏర్పాట్లు చేయాలి.

**సౌకర్యల ఎర్పాటు కోసం తిర్మాణం చేశాం**

**నాచుపెల్లి రాజ్ కుమార్...శ్రీమల్లికార్జున గంగమాత కమిటీ చైర్మన్**



గోదవరి నది తిరంలోకి సవత్సరం లో లక్షల అదాయం వస్తుంది.ప్రతీ ఏడాది గోదావరి ఉధ్భతికి నష్టం వాటిల్లుతోంది.దేవాదాయ శాఖ వారు భక్తుల సౌకర్యాల గురించి పట్టించుకోవలని ఘట్ వద్ద మహిళలకోసం కావలసిన సాన్నలగదులు, బతురుంలు ,త్రాగు నీరు,పరిసారల పరిశుభ్రత తదితర అంశాలపై పాలకవర్గం తిర్మాణం చేశాం.

**నిధులకు ప్రతిపాదనలు పంపించాం**



**ముద్దం విక్రమ్ గౌడ్..ఇఓ ఎర్దండి**

నిధులు లేక వసతులు కల్పించలేక పోతున్నాం. తాత్కాలికంగా స్త్రీలు బట్టలు మార్చుకునేందుకు గతం లో ఉన్న వాటిని ఎత్తుకెళ్తున్నారు. పూర్తిస్థాయి ఏర్పాట్ల కోసం నిధులు మంజూరు చేయాలని పై అధికారులకు నివేదిక పంపాం నిధులు మంజూరు కాగానే భక్తుల కోసం అన్ని వసతులు ఏర్పాటు చేస్తాం. భక్తుల సహకారం తో ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం.



## ఈనెల 14న బాలల దినోత్సవ అవార్డులు



**చురకలు విలేఖరి,జగిత్యాల, నవంబర్, 11 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ ఈనెల 14న బాలల దినోత్సవ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో బాలమిత్ర అవార్డులు ప్రధాన కార్యక్రమం మినీ రవీంద్ర భారతి హోల్ హైదరాబాద్ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు చిన్నారి బాల బాలికలకు వారిలో నైపుణ్యాలు వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు వారిలో దాగివున్న సృజనాత్మ శక్తి పెంచేందుకు దోదపడుతుందని వారు తెలుపుతూ వివిధ రంగాలైన చిన్నారి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో బాలమిత్ర అవార్డులు ఈ నైపుణ్యము ఉన్న విద్యార్థులకువివిధ రంగాలు.దేశభక్తి పాటలు. భరతనాట్యం. గిటార్. కీబోర్డు ప్లేయింగ్.ఫ్లూటు.పర్వతాహొరన. యోగా. చిత్రలేఖనం. కార్టూన్స్. కవిత్వం జానపద నృత్యం. జానపద పాటలు. మిమిక్రీ .మ్యాజిక్. సైకిలింగ్. వాలీబాల్. కబడ్డీ. కోకో బ్యాట్మెంటన్. చెస్. ఫుట్బాల్. రన్నింగ్. జాతీయ సమైక్యత శిబిరం.. కరాటే. కూచిపూడి. కోలాటం. తబలా. బతుకమ్మ. స్విమ్మింగ్. బాస్కెట్బాల్. స్కిటింగ్. .టెన్నిస్ . అర్చరి .ఈ రంగాలలో నైపుణ్యం గల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి బాలమిత్ర అవార్డులు ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆయనే తెలిపారు కార్యక్రమంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## బాలికలకు కరాటే ఆత్మరక్షణ విద్య ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (11) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.ఎమ్ శ్రీ పథకం కింద కరాటే ఆత్మరక్షణ విద్య బాలికలకు మూడు నెలల శిక్షణ కాలంలో బాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ శిక్షణను పాఠశాల ఉపాధ్యాయ బృందం సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు రాజన్న గారు మాట్లాడుతూ ఈ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినా కరాటే, ఆత్మరక్షణ విద్య ను విద్యార్థినులందరూ కరాటే మాస్టర్ కు సహకరించి భక్తి శ్రద్ధలతో ఈ కరాటే విద్యను నేర్చుకొని, శారీరికంగా మానసికంగా ఆత్మ రక్షణ పరంగా విద్యార్థులు ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, నాగరాజు, పి.ఈ.టీ రాజు, కిరణ్, ఉపాధ్యాయ బృందం, కరాటే మాస్టర్ విశ్వతేజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## కిక్ బాక్సింగ్ లీగ్ పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 11 :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో మంగళవారం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటి సమావేశానికి హాజరైన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ ఖేలో ఇండియా ఆస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 2025-16 పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్లతో కలసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్.లత,రాజాగౌడ్, డిఆర్డివో రఘువరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మౌలానా ఆజాద్ అడుగుజాడల్లో దేశ యువత నడవాలి

**చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్ 11 :** భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం.ఏ. వాజిద్ మాట్లాడుతూ మౌలానా ఆజాద్ స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాకుండా గొప్ప విద్యావేత్త అని పేర్కొన్నారు.భారత తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన విద్యా విస్తరణకు బలమైన పునాదులు వేశారని తెలిపారు. విద్యారంగ అభివృద్ధి పట్ల ఆయన చూపిన




దూరదృష్టి నేటికీ స్ఫూర్తిదాయ కమని అన్నారు. భారతదేశంలో రాబోయే తరాలు విద్యావంతులుగా ఎదిగి దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారని గుర్తుచేశారు. మౌలానా ఆజాద్ విద్యారంగంలో ఆధునిక సాంకేతిక విజ్ఞానం, ప్రణాళికా దృష్టితో విద్యా వ్యవస్థ అభివృద్ధికి చేసిన సేవలు విశేషమని పేర్కొన్నారు.ఆయన బాల్యం,స్వతంత్ర సమరంలో చేసిన త్యాగాలను ప్రస్తావిస్తూ గాంధీ మహాత్ముని సారథ్యంలో,సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్లాల్ నెహ్రూ వంటి నాయకులతో కలిసి బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని,యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ భారతదేశాన్ని ప్రపంచంలో విద్యారంగంలో అగ్రస్థానంలో నిలిపే కర్తవ్యాన్ని స్వీకరించాలని ఎం.ఏ. వాజిద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, ఎం ఏ. ఖలీక్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు వసీం, నజీబుద్దిన్, రహీం బిలాల్ పుర తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు ఫోరమ్‌ను ఉపయోగించుకోండి

**-24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా మా లక్ష్యం**
**-ఎల్లవేళలా మా సిబ్బంది ప్రజా సేవలో ఉంటారు**
**-నిజామాబాద్ సి.జి.ఆర్.ఎఫ్ - 2 చైర్ పర్సన్ ఎరుకల నారాయణ**

**చురకలు విలేఖరి, ధర్మపురి, నవంబర్, 11 :**

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ వినియోగ దారులు వారికున్న సమస్యల పరిష్కారానికై ఫోరమ్ ను ఉపయోగించుకొని పిర్యాదులు చేయ వచ్చునని విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక -2 నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ అన్నారు. మంగళ వారం జగిత్యాల జిల్లా నేరేళ్ల సబ్ స్టేషన్ లో ఎ ఈ పూరెల్ల రాజశేఖర్ అధ్యక్షతన ధర్మపురి సబ్ డివిజన్ పరిధి విద్యుత్ వినియోగ దారులతో సదస్సు ఏర్పాటు చేశారు.ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఫోరమ్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార ఫోరమ్ నిజామాబాద్ కేంద్రంగా ఎనిమిది జిల్లాలకు పని చేయడం జరుగుతోందన్నారు.నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, కోమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రతి విద్యుత్ వినియోగ దారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 కి పిర్యాదు చేయవచ్చునని వివరించారు. ప్రజలకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ ఫోరమ్ పని చేయడం జరుగుతోంద న్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది కూడా నిరంతరాయంగా సేవలందించేందుకు ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటున్నారని వివరించారు.ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా ఒక ఫోన్ కాల్ ద్వారా పరిష్కరించుకునే మార్గం ఉందన్నారు.విద్యుత్ అధికారులు విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొత్త ట్రాన్స్ ఫారంల ఏర్పాటు, విద్యుత్ లైన్ ల ఏర్పాటు, నూతన కనెక్షన్‌లు,వ్యవసాయ మోటార్ల కనెక్షన్‌లు, ఇతరత్రా సేవలన్నీ ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పని ఆన్ లైన్ లో నమోదు అయిన తర్వాతనే ప్రక్రియ మొదలు అవుతుందన్నారు. రైతులు, విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.మీ ప్రాంతంలో విద్యుత్ పరంగా ఎలాంటి సమస్య ఉన్నా మా దృష్టికి, మా అధికారుల దృష్టికి తేగానే అట్టి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సదస్సుకు హాజరైన విద్యుత్ వినియోగ దారులను సమస్యలు అడిగి తెలుసు కొన్నారు.కొందరు సమస్యలపై పిర్యాదులు చేయగా వెంటనే వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. వినియోగ దారుల్లో నెలకొని ఉన్న అనుమానాలను నివృత్తి పరిచారు. ముఖా ముఖి గా మాట్లాడి ఎలాంటి సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేశారు. నేరేళ్ల సబ్ స్టేషన్ ఆవరణలో ఎ.ఈ. పూరెల్ల రాజ శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సు కు జగిత్యాల ఎస్.ఈ. బి.సుదర్శనం, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ ఎసావ తిరుపతి, ఫోరమ్ ఫోర్త్ మెంబర్ మద్రిపెల్లి రాజా గౌడ్, ఎ.డి.ఈ. సింధూర శర్మ, నేరేళ్ల, ధర్మపురి, వెల్గటూర్, రాజారాం పల్లి ఎ.ఈ.లు పూరెల్ల రాజశేఖర్, రవి నాయక్, శ్రీనివాస్, సమ్మయ్య, సబ్ ఇంజనీర్లు రాజా గోపాల్, దయాకర్, హరీష్, మల్లేశం, సాయి కుమార్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మౌళి, లైన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, శంకర్, లైన్ మ్యాన్ లు మూర్తి, రాజు, ఏఎల్ఎం లు రాజేష్, ప్రశాంత్, గిరీష్, గంగాధర్, రమేష్, అనిల్, రాజ్ కుమార్, అభిలాష్, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు చుక్క గంగారెడ్డి లతో పాటు ధర్మపురి సబ్ డివిజన్ లోని పలు ప్రాంతాల నుండి విద్యుత్ వినియోగ దారులు, రైతులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ... ఎదగనిద్దాం...!

**-జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత**

**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 11 :** గతంతో పోలిస్తే తల్లిదండ్రుల్లో చాలా మార్పు వచ్చిందని ఆడ, మగ ఎవరైనా ఒకటే అనే భావన పెంచి ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తుకు స్వేచ్ఛగా ఎగరనిద్దాం ఎదగనిద్దామని జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామపంచాయతీ, తాట్లవాయి ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లలకు మానసిక ఆరోగ్యము, ప్రేరణ,బాలికల విద్య ప్రాముఖ్యత,సమాజంలో బాలికలు మెలగాల్సిన పద్ధతులు అనే అంశంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా




మాట్లాడుతూ ఆడ పిల్లలకు అండగా ఉండటంతో పాటు బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం పోషణపై అవగాహన కల్పించడం, లింగ సమానత్వం వంటి వాటిని వివరించారు.నేషనల్ క్రైమ్ గణాంకాల ప్రకారం పోక్సో చట్టం కింద నమోదవుతున్న నేరాల్లో 99 శాతానికి పైగా బాలికలే బాధితులు ఉంటున్నారు. దేశంలో ప్రతి 1000 మంది బాలురకు 964 మంది బాలికలు మాత్రమే ఉంటున్నారని అన్నారు.భావి తరాలను దృష్టిలో ఉంచుకొని బాలికల హక్కులను గుర్తిస్తూ 18 ఏళ్ల వరకు విద్య, వైద్యం, ఆరోగ్యం అందించాల్సిన బాధ్యత మన అందరిదీ అన్నారు.ఆడపిల్లల విద్యను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సూచించారు.బాల్య వివాహాల రూపంలో బాలికల యొక్క హక్కులకు భంగం కలుగుతుందని వారు 23 సంవత్సరాల వచ్చేంత వరకి లేదా ఒక వృత్తిలో పడేంత వరకి వివాహం చేసుకోరాదని సూచించారు. ప్రస్తుత తరుణంలో పిల్లలు అనేక రకాల ఆకర్షణలకి ముఖ్యంగా మొబైల్, ఫోన్,డ్రగ్స్, ప్రేమ అనే అంశాలకు ఆకర్షితులు కావద్దని అదే వారి బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం కౌన్సిలర్ గౌతమి,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శ్రావణ్, గ్రామ ప్రత్యేకాధికారి ఏఈ ప్రసాద్,బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్, గంగాధర్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంతోష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్,సుజాత,మాజీ సర్పంచ్ రాగి సాగరిక, కారోబార్ మహిపాల్, అంగన్వాడి ఉపాధ్యాయులు సుజాత,చిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

**-ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (11) :** కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్రాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు, ఎపియం ఎ శంకర్ లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఎర్పాటు చేసిన కోనుగోలు కేంద్రంలో వరిదాన్యం వక్రయాలు చేసి గిట్టుబాటు ధరలు పోందలన్నారు.కోనుగోలు కేంద్ర నిర్వహకులు రైతుల సౌకర్యం కోసం అన్ని ఎర్పాట్లను చెయ్యలని సుచనలు చేశారు.అనతరం అదికారులను సిసిలు శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, భూమారెడ్డి,సుదర్శన్,రమేష్ ,నల్ల వెంకటి సిసి లు ,రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చెయ్యాలంటూ మాజీ వీవోఏ మౌనపోరాటం

**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 11 :** మల్లాపూర్ మండలంలోని ఓ మాజీ ప్రజాప్రతినిధి వేధిస్తున్నాడంటూ మాజీ వీవోఏ మౌన పోరాటం చేస్తున్న సంఘటన చర్చాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్లితే... జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన ఇనుగూర్తి సరిత వీవోఏగా పనిచేయగా రెండేళ్ల కింద పలు ఆరోపణల నేపథ్యంలో విధుల నుండి



ఆమెను తొలగించారు. మండలానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి తనను మానసికంగా వేధిస్తున్నాడని ఆరోపిస్తూ రేగుంట గ్రామంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మంగళవారం రాత్రి వరకు బైఠాయించి మౌనపోరాటానికి దిగింది. ఇటీవల సదరు ప్రజాప్రతినిధిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయగా కేసు విచారణలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని బాధితురాలితో చర్చిచిస్తునట్లు తేలొస్తోంది.

# మార్కండేయ ఆలయంలో మాజీ మంత్రి పూజలు



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 11 :** జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా మార్కండేయ దేవాలయంలో ఆంజనేయ స్వామి, నాగేంద్ర స్వాముల వారి విగ్రహాల పున: ప్రతిష్టాపన కార్యక్రమంలో జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆయనకు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి వెంట ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మౌలానా ఆజాద్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**




**చురకలు ప్రతినిధి,కరీంనగర్, నవంబర్ 11 :** స్వాతంత్ర్య సమర యోధుడు, దేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. మంగళవారం మౌలానా ఆజాద్ 136వ జయంతి సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలం మగ్దూంపూర్ లోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర-3, బొమ్మకల్ బాలుర-1 ఆశ్రమ పాఠశాలలలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో గులాం అహ్మద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆమహనీయునికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ అబుల్ కలామ్ జయంతి రోజున జరుపుకునే జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారందరికీ శుభాభినందనలు తెలియజేశారు.మనిషికి మూలం చదువేనని బాల్యదశలోనే చదువును వంట పట్టుకుని చదివితే ఉజ్వల భవిష్యత్తు సహకారం అవుతుందని చెప్పారు. మైనారిటీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లుగా పారామెడికల్ కోర్సుల్లో ఉన్నత విద్యావంతులుగా రాణిస్తున్నారని పేర్కొన్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుతూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు చదువు కున్న పాఠశాల పేరును ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలని, దేశ సేవకై ఐఏఎస్ ఐపీఎస్ అధికారులుగా, ప్రత్యక్ష రాజకీయాల్లోనూ రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థులు చెడు వ్యసనాల వైపు అలవాటు పడకూడదన్నారు.ప్రస్తుత సమాజంలో రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం మాట్లాడే కుల,మతపరమైన అంశాలను విద్యార్థులు పరిగణలోకి తీసుకోవద్దని,కుల మతాల కతీతంగా ఉన్నతమైన లక్ష్యంతో చదువును కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మక్దంపూర్ మైనార్టీ ఓకేషనల్ కళాశాల నుంచి వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో ఉన్నత ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని కళాశాల అధ్యాపకులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ మైనారిటీ గురుకులాలకు విరివిగా నిధులు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,గురుకులాల వ్యూహ కర్తలైన ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి, అసెంబ్లీ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీలకు, సమర్థవంతంగా గురుకులాలను నిర్వహిస్తున్న ప్రతిభాశీలి మైనార్టీ గురుకులాల సెక్రటరీ షఫీ ఉల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థు లు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమా లు నాటికలు అలరించాయి.ఈకార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మ ద్,కళాశాల ప్రిన్సిపల్స్ చంద్రమోహన్, మహేశ్,విజిలెన్స్ అధికారులు అక్రమ్ పాషా,ఇంతియాజ్ అలీ,అకాడమీ కోఆర్డి నేటర్ మేరాజ్, వార్డెన్లు సైఫ్ఉద్దీన్, ఉస్మాన్,అధ్యాపకు లు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# మానవతవాదులారా ఆదుకోండి

**-సిరిసిల్ల సర్కార్ దవఖానాకు వెళ్దామన్న డబ్బులు లేవు**
**-వట్టిమల్ల లక్ష్మణ్, సుగుణ దంపతుల ఆవేదన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 11 :**
తన భర్త అనారోగ్యం కు గురై మంచం పట్టాడని ఇతడిని సిరిసిల్ల సర్కార్ దవఖానాకు తీసుకెళ్తా మన్న చేతిలో చిల్లిగవ్వలేదని దాతలు మానవతవాదులు ఎవరైనా ఉంటే ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వట్టి మల్ల లక్ష్మణ్, సుగుణ వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన వట్టిమల్ల లక్ష్మణ్ సుగుణ దంపతులు. లక్ష్మణ్ పాత ఇండ్లు రిపేర్ పని చేస్తుండగా,సుగుణ వ్యవసాయ కూలీ ఇతర పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేది.వీరికి రజిత, స్వప్న, రేవతి అనే ముగ్గురు ఆడ కూతురులుండగా కూలి పనులు చేస్తూ ముగ్గురి వివాహం చేశారు. ఉన్న ఇల్లు ముగ్గురు కూతుర్ల వివాహం చేయగా అప్పులు కావడంతో ఇల్లును సైతం అమ్మివేశారు. సుగుణకు గత 8 నెలల క్రితం కరీంనగర్ లోని అపోలో రీచ్ ఆసుపత్రిలో హార్ట్ ఎటాక్ ఆపరేషన్ అయింది. కాగా లక్ష్మణ్(63) గత నెల 23న తన కుడి కాలుకు నొప్పి రాగా సిరిసిల్ల సర్కార్ దవఖానకు వెళ్లగా పరీక్షించిన వైద్యులు లక్ష్మణ్ కాలీ వేలును తీసివేశారు. పనిచేయడానికి కాలు సహకరించకపోవడం ఆర్థికంగా చేతిలో రూపాయి కూడా లేకపోవడం భార్యాభర్తలను ఆర్థిక సమస్య కుదిపేస్తుంది.సుగుణ లక్ష్మణ్ బాగోగులు చూసుకుంటూ ఇంటి వద్ద ఉంటుంది కనీసం తన భర్తను వారా నికోసారి ఆటోలో సిరిసిల్లకు తీసుకువెళ్లడానికి కూడా చేతిలో చిల్లిగవ్వలేక ఇబ్బందులు పడుతుంది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్ లక్ష్మణ్ ను పరిశీలించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ప్రతి రెండు రోజులకోసారి కాలుకు డ్రెస్సింగ్ చేయా చాలని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు బాబు కు మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్ కోరారు దాతలు 9441639091 కు ఫోన్ పే చేసి ఆదుకోవాలని దంపతులు మానవతవాదులను కోరారు.

# తండ్రి ప్రభుకు గౌరవ డాక్టరేట్,బిడ్డ అక్షితకు డాక్టర్ సీటు

**- ఘనంగా సన్మానించిన డప్పు కళాకారులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 11 :** ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని హొసూర్ నగరంలో సామాజిక సేవా రంగాల్లో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) కు గౌరవ డాక్టరేట్ అవార్డు,తన మొదటి కూతురు అంబాల అక్షిత 2024- 25.విద్యా సం.లో నీట్ ఫలితాలలో యం. బి. బి ఎస్ సీట్ సాధించిన సందర్భంగా వారిద్దరికి మడిపల్లి నర్తన డప్పు కళా బృందం కళాకారులు మంగళ వారం జమ్మికుంట న్యూ జర్నలిస్ట్ కాలనీ లోనీ తన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని కష్టనష్టాలు వచ్చిన ధైర్యంగా ముందుకు వెళుతూ,కొన్ని సం.రాలుగా తనకు ఉన్న దానిలో ఆపదలో ఉన్న వారికి తోచిన సహాయం చేస్తూన్న తరుణంలో గౌరవ డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు, ప్రభు సమాజ సేవకుడే కాకుండా చిత్ర కారునిగా, అంతర్జా తీయ క్రీడాకారునిగా,డప్పు కళాకారు నీగా, అన్ని రంగాలలో రాణిస్తూ తమ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసు కొచ్చిన ఘనత ఆయనదన్నారు.అదే విధంగా తన కూతురు అంబాల అక్షిత కు యం. బి. బి. ఎస్ సీటు రావడం గర్వంగా ఉందన్నారుఈ క్రమంలో జె. సతీష్, అంబాల శ్రీరామ్, గంగారపు తిరుపతి, అంబాల రామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 11 :** ఎల్లారెడ్డి పేట మండలం దుమాల గ్రామంలో ఆశ వర్కర్ నిరంక లత ఆమే భర్త నీరంక రవి గత వారం రోజుల నుండి బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.వారి ఆర్థిక పరిస్థితి బాగోలేనందువలన దుమాల గ్రామానికి చెందిన పొన్నం రాజశేఖర్  వారి హైదరాబాద్ ఫ్రెండ్స్ మంగళవారం 35000 వేల రూపాయలను అందజేశారు.డాక్టర్ బాలయ్య 1000 రూపాయలు నీరంక లతకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కదిరే శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ బాలయ్య పొన్నం రాములు అందే చంద్రయ్య నిమ్మల బాలు కర్రోళ్ల ఆంజనేయులు వీర్నపల్లి కిషన్ కడగొండ అంజయ్య. బైరి ప్రశాంత్ గున్నాల నారాయణ పాల్గొన్నారు.సహాయం చేసిన పొన్నం రాజశేఖర్ మరియు వారి ఫ్రెండ్స్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇంకా ఎవరైనా దాతలు ఉంటే స్పందించగలరని వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# అందెశ్రీకి తుది వీడ్కోలు పలికిన కవి రచయిత వాసర వేణి పర్శ రాములు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 :** అభిమానుల  అశ్రు నయనాల మధ్య ప్రముఖ కవి రచయిత అందెశ్రీ అంత్యక్రియలు మంగళవారం ముగిశాయి.అట్టి అంతిమయాత్రలో ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన కవి రచయిత వాసర వేణి  పర్శ రాములు పాల్గొని అందె  శ్రీ కి నివాళు లర్పించారు, కడసారి వీడ్కోలు పలికారు.ప్రభుత్వ లాంఛనాలతో ఘట్కేసర్ లోని ఎన్ ఎఫ్ సి నగర్లో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.ఆయన సమాధిపై  పరుష రాములు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన భార్య, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.అందెశ్రీ తో ఉన్న తన అనుబంధాలను గుర్తు చేసుకుని అక్కడ కన్నీటి పర్యంతమయ్యారు.

# మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేనివి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 11 :** మొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జయంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.వారి సేవలకు గుర్తుగా ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా, మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో ఆధునిక విద్యావ్యవస్థకు పునాదివేశారన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC), ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT)లు ఏర్పాటు చేయించారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, మైనారిటీ సంక్షేమ అధికామైనారిటీ సంక్షేమ అధికారి,డీఆర్ఓ బి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ "నటరాజ్ ఉడుపి హెూటల్" కు 42 వసంతాలు

## -నాడు చాయ్ 10 పైసలు, ప్లేట్ ఇడ్లి 60 పైసలే







**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

కర్ణాటక రాష్ట్రంలోని ఉడుపి జిల్లా నుండి 1971లో ముగ్గురు సోదరులు కరీంనగర్‌కు బతుకుదెరువుకు వలసవచ్చింది. వారే కోర్గి రఘురామ్ శెట్టి,రాజీవ్ శెట్టి,లక్ష్మణ్ శెట్టి సోదరులు. శెట్టి సోదర త్రయం మొదట కరీం నగర్లో నగరంలో జిల్లా కోర్టు ముందు అప్పటి కృష్ణ భవన్ ఉడుపి హెూటల్ లో సప్లయర్లుగా పని చేయడం ప్రారంభించారు. సుమారు పన్నెండేళ్ళు అంటే 1983 వరకు అక్కడే పనిచేసారు. హెూటల్ నిర్వహణలో కొంత అనుభవం సంపాదించిన రఘురామ్ శెట్టి,రాజీవ్ శెట్టి సోదరులు అప్పటికి ఉడుపి హెూటల్ లేని హుజూరాబాద్ గ్రామంలో హెూటల్ ప్రారంభించాలని తద్వారా స్వయం ఉపాధి పొందాలని సంకల్పించారు. హుజురాబాద్‌ను సందర్శించి బస్టాండు వద్ద జమ్మికుంట రోడ్లో పేరొందిన బండ అంకూస్ (హుజురాబాద్ ఉప సర్పంచ్‌గా నాడు పనిచేసారు)కు చెందిన శెట్టర్‌ను ఎంచుకుని దానిని కిరాయికి మాట్లాడుకుని 1983లో నాడు చిన్న ఉడుపి హెూటల్ ప్రారంభించారు. రఘురామ్ శెట్టి, రాజీవ్ శెట్టి,లక్ష్మణ్ శెట్టి కలిసి హెూటల్ ను కాలానుగుణంగా అభివృద్ధి చేసారు. 1983 నుండి ఇప్పటివరకు సుమారు 42 ఏళ్లపాటు ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా కొందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ.. ఇక్కడి ప్రజలతో మమేకమై జీవనం గడుపుతున్నారు.

**నాడు చాయ్ 10 పైసలు, ఇడ్లీ 75 పైసలు**

1983లో హెూటల్ ప్రారంభించి నప్పుడు చాయ్ రేటు 10పైసలు,ప్లేట్ ఇడ్లీ 60పైసలు,పూరి 80 పైసలు ఉండేది. ఎంతో రుచికరమైన టిఫిన్లు ఇడ్లి,వడ,పూరి,దోస,ఉప్మా,ఊతప్ప, ఆలు బిర్యానీ, మైసూర్ బజ్జి వంటివి ఇక్కడి కస్టమర్లకు అందించారు. వేసవిలో ఈ హెూటల్‌లో అందించే మజ్జిగ,దహి వడ కస్టమర్ల మనసు గెలుచుకుంది. మధ్యాహ్నం,సాయంత్రం భోజనంతో పాటు చపాతీ ఇక్కడ బాగుంటాయి. ఎన్నో కష్టాలు,నష్టాలు, ఆటుపోట్లు ఎదురైనా తాము నమ్ముకున్న హెూటల్‌ను,వృత్తిని గౌరవిస్తూ..ఇప్పటికి జీవనం సాగిస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు హెూటల్ నిరంతరం నడుస్తూనే ఉంటుంది. ఇక్కడి కస్టమర్లకు నాణ్యమైన టిఫిన్లు,చాయ్, భోజనం అందిస్తున్నారు. ఎన్నో టిఫిన్ సెంటర్లు కొత్తగా వచ్చినప్పటికీ..ఇప్పటికి ఆ పోటీని తట్టుకుని సవాళ్ళను అధిగమించి ఇంకా హెూటల్‌ను నడుపుతున్నారు. ఏళ్లకేళ్లుగా ఈ హెూటల్‌ను సందర్శిస్తున్న కస్టమర్లు ఉన్నారు.

**మాది హుజురాబాదే..**

కర్ణాటక నుండి ఇక్కడికి వలస వచ్చినప్పటికీ జీవన గమనంలో హుజురాబాద్‌తో అనుబంధం పెనవేసుకుపోయింది. ఇప్పటికి వారు హుజురాబాద్ మా ఊరు అని చెప్తారు. ఉడుపి నుండి ఇక్కడికి ఈ హెూటల్ లో పనిచేసేందుకు వచ్చిన వారు కూడా కొద్ది కాలం ఇక్కడ పనిచేసి ఆ అనుభవంతో ఇతర చోట్ల ఉడుపి హెూటళ్లు పెట్టుకుని స్థిరపడ్డారు. శెట్టి సోదరులు కస్టమర్లతో ఎంతో ప్రేమ ఆప్యాయతలతో ఉంటూ.. ఇక్కడి సంస్కృతిలో, జీవనంలో భాగమైపోయారు.

**హుజురాబాద్ ఆదుకుంది : శెట్టి సోదరులు**

ఇక్కడి ప్రజల ప్రేమానురాగాలు వెలకట్టలేనివి. మేము మాకు 15 నుండి 20 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు ఇక్కడి వచ్చాం. ఇప్పుడు 60వ వడిలో పడ్డాం.. ఇక్కడి ప్రజలు మమ్మల్ని ఎంతో ఆదరించారు. హుజురాబాద్ మమ్మల్ని ఆదుకుంది. ప్రేమను చూపించింది. మాకు ఏనాడూ ఇక్కడ చిన్న ఇబ్బంది కూడా కాలేదు.. అని రఘురాం, రాజీవ్, లక్ష్మణ్ శెట్టి సోదరులు చెప్తారు. మా కుటుంబాలు ఇక్కడికి వలసవచ్చాయి. మా పిల్లలు ఇక్కడే పెరిగారు. ఇక్కడే చదువుకున్నారు. వారి వివాహాలు కూడా అయ్యాయి. ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. మాకు వీలున్నప్పుడు,బంధువుల శుభకార్యాలకు ఉడుపికి వెళతాం..కరోనా లాంటి కష్టకాలంలోనూ,ఎన్నో సవాళ్లు ఎదురైనా హెూటల్‌ను నడిపించాం. 42 ఏళ్ళు అయినా ఒకే చోట హెూటల్ నడిపిస్తున్నాం. వేలాది మంది కస్టమర్లు మా దగ్గర తమ ఆకలి తీర్చుకున్నారు. ఇది మాకు ఎంతో సంతృప్తి ఇచ్చింది. వారి ప్రేమానురాగాలు మరువలేనివి. నిజానికి ప్రస్తుతం వర్కర్ల కొరత సమస్యగా ఉంది. ఒక్కోసారి వర్కర్లు రాక పోయినా.. నామోషీ, సిగ్గు పడకుండా.. మేమే.. సప్లయర్లుగా మారతాం.. క్లీనర్లుగా పనిచేస్తాం.. మాకు పనే దైవం.. మేము కస్టమర్లకు ఆకలి తీరుస్తుంటే..మాకు,మా కుటుంబాలకు అన్నం పెడుతున్నది మాత్రం కస్టమర్లే.. కస్టమర్లే మాకు దేవుళ్ళు..మా పని పై శ్రద్ద పెడతాం..మా సేవను మరింత మెరుగుపరుచునే ప్రయత్నం చేస్తాం.. శుచి, శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తాం. ఆహార నాణ్యత, కూరగాయలు, సరుకుల నాణ్యత విషయంలో ఏనాడూ రాజీ పడలేదు.. అని చప్పుకొచ్చారు.. శెట్టి సోదరులు.

## సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ భారత్

# అంశాలపై అవగాహన సదస్సు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 11 :** కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ భారత్ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికారులకు, ఉద్యోగులకు మంగళవారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఎ.క్లబ్ నందు సింగరేణి కార్పొరేట్ హెచ్.ఆర్.డి.విభాగం వారి ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ భారత్ అంశాలపై అవగాహణ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావులి, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై ప్రారంభించారు. దీనిలో భాగంగా కార్పొరేట్ ఐ.టి. విభాగం డి.జి.యం. ఎం. శ్రీనివాస రావు,ఐ.టి మేనేజర్ డి.ఎస్.నానపెర్నాన్ వీస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ భారత్ అంశాలపై చక్కని అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్నటువంటి సాంకేతిక యుగంలో ప్రతి ఒక్కరూ వీటి గురించి అవగాహన కలిగి ఉండాల న్నారు. రోజు రోజుకు అందుబాటులోకి వస్తున్న సాంకేతికతతో పాటు అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రతి రోజు సైబర్ నేరస్తుల చేతిలో అమాయక ప్రజలు మోసానికి గురవుతున్నారని, దీనికి కారణం వారికి సరైన అవగాహన లేకపోవడమే అన్నారు. ప్రతి ఒక్కరు కూడా కంపెనీ విలువైన విషయాలు గాని లేదా వారి నగదు సంబంధించి పర్సనల్ డేటా ను అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. కంపెనీలో సైబర్ సెక్యూరిటీ అమలు పరచటం ద్వారా కంపెనీ బిజినెస్ పెరుగుతుందని,విలువైన సమాచారాన్ని గోప్యంగా ఉంచవచ్చునని,తద్వారా కంపెనీకి మంచి పేరు వస్తుందని అన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సింగరేణి సంస్థ కుడా సైబర్ సెక్యూరిటీ పట్ల ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి. శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఐ.టి.అధికారిని ఆర్.రాజేశ్వరి లతో పాటు వివిధ గనుల విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్ అడిక్ట్, పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 11 :** వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్నేహిత రెండవ దశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్ అడిక్ట్,పోషకాహారం,ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్,ఎంపీవో సురేందర్, మెడికల్ ఆఫీసర్ సుచరిత వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## సేటు నో డ్రగ్స్ పోస్టర్‌ను ఆవిష్కరించిన తహసిల్దార్ ,ఎస్సై



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 :** సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ కరీం గారి ఆదేశాల మేరకు సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్ లాల్ మహమ్మద్ తో కలిసి మంగళవారం ముస్తాబాద్ తహసిల్దార్ రామచందర్ ఎస్సై చిందం గణేష్‌లు సేటు నో డ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అనుముల శ్రీకాంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఊడుగుల సురేందర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్పు సంజీవరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ కస్తూరి రామచంద్రారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ సుద్దమల్ల శ్రీనివాస్ జిల్లా సెక్రెటరీ గుంటి తిరుపతి జిల్లాఆర్గనైజింగ్ సెక్రటరీ చర్లపల్లి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జంపల్లి అనిల్ తదితరులు పాల్గొని పోస్టర్లను ఆవిష్కరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అర్హత వివరాల పరిశీలన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని కేశాపూర్,కోజన్ కొత్తూరు గ్రామలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల యొక్క అర్హత వివరాలను క్లస్టర్ అధికారి,మండల ఎఓ అకు రాజ్ కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరకాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క ఆర్థిక స్థితిగతులు,వ్యవసాయ భూముల వివరాలు, ఇంటి నిర్మాణనైకి అవసరమైన స్థలం యొక్క పత్రాలు, నిర్మణానికి లబ్ధిదారులు యొక్క సంసిద్ధత మరియు ఇందిరమ్మ ఇండ్లు పథకం క్రింద లబ్ది పొందడానికి అవసరమైన ఇతరత్ర అంశాలనిటిని పరిశీలించారు. ఈకార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు రాణి, రాకేష్ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**-పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు పిఆర్టియు టిఎస్ వినతి**



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 11 :** 2010కి ముందు నియామకం నియామకమైన ఉపాధ్యాయులు టెట్ అర్హత లేనందున గత సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 ను సవరిస్తూ టెట్ నుండి మినహాయింపుస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు విన్నవించవలసిందిగా పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1 తేదీన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఐదు సంవత్సరాల పైబడి ఉన్న ఉపాధ్యాయులకు, ఐదు సంవత్సరాల లోపల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతి పొందాలంటే తప్పనిసరిగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పాస్ కావాలని ఆదేశాలు జారీ చేశారు.విద్యా హక్కు చట్టం 2009 తేదీ 23-8-2010 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత కలిగి ఉన్నారు. 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఈ మినహాయింపు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 40,000 మంది ఉపాధ్యాయులు, దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 11 :** స్వాతంత్ర్య సమర యోధుడు,భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేని అని రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షాకీర్ అన్నారు. మంగళ వారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11ఏళ్ల పాటు పనిచేసిన ఆయనకు 1992లో భారతరత్న పురస్కారం లభించిందనీ,విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని,విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా వర్ణిస్తూ విద్యావ్యవస్థకు బలమైన పునాది వేసిన మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి భారత రత్న“మౌలానా అబుల్ కలాం ఆజాద్” జయంతిని “జాతీయ విద్యా దినోత్సవం”గా జరుపుకుంటున్నామని తెలిపారు.వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య,14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణలతో పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగాభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు.



ఖిలాఫత్ ఉద్యమములో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా పోరాడారని గుర్తు చేశారు.పాఠశాల స్థాయిలోనే క్రమశిక్షణ,పట్టుదల, నిబద్ధతతో చదివితే ఏదైనా సాధించ వచ్చని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ సోహెల్,తబ్లిక్ జమాత్ అధ్యక్షులు మొహమ్మద్ సాబీర్,అబ్దుల్ ఇమ్రాన్ హసం, ఉపాధ్యాయులు ఇంతియాజ్,లైఫోద్దీన్, హేమావతి,జారిన,ఇఫక్,సురేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

**-నిజామాబాద్ ఎంపి ఆర్వింద్‌ను కోరిన ఎమ్మెల్యే డా. సంజయ్.**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల నవంబర్ 11 :** జగిత్యాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ కు మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వినతిపత్రాన్ని అందజేశారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన దిశ సమావేశంలో పలు అంశాలపై ఎంపి అర్వింద్ తో ఎమ్మెల్యే డా. సంజయ్ చర్చించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి 563 జగిత్యాల గ్రామీణ మండలంలోని అంతర్గాం గ్రామం గుండా వెళుతుందని, ఎస్సారెస్పీ కాలువ కూడా ఈ రహదారికి సమీపంలోనే ఉందని, సాధారణంగా ఈ రహదారి జిల్లా ప్రధాన కార్యాలయానికి వచ్చే మరియు వెళ్ళే వాహనాలతో చాలా రద్దీగా ఉంటుందన్నారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడానికి, ఈ రద్దీగా ఉండే రహదారిపై ప్రమాదాలను




నివారించడానికి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడానికి దిగువ నుండి అండర్ పాస్తో ఫ్లైఓవర్ నిర్మించడం కోసం కృషి చేయాలని కోరారు. జాతీయ రహదారి 563 జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామం గుండా వెళుతుందని, ఎస్సారెస్పీ కాలువ కూడా ఈ రహదారికి సమీపంలోనే ఉంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి మరియు ఈ రద్దీగా ఉండే రహదారిపై ప్రమాదాలను నివారించడానికి, దిగువ నుండి అండర్ పాస్తో ఫ్లైఓవర్ నిర్మించడం తప్పనిసరి అని కోరారు. జగిత్యాల మండలంలోని అనంతారం గ్రామంలో ఎన్ హెచ్ -63 లో ఒక లో లెవల్ వంతెన ఉందని, ఇది ప్రతి వర్షాకాలంలో మునిగిపోతుందని, అందువల్ల రోజుల తరబడి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తుందని, ఎన్ హెచ్.63 లోని అనంతారం గ్రామంలో హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆర్టికల్ 275 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపామన్నారు. ఎన్ హెచ్-61 లో జగిత్యాల నుండి నిర్మల్కు ట్రాఫిక్ చాలా ఎక్కువగా ఉందని, జగిత్యాల చల్గల్ నుండి సింగరావు పేట మరియు ఇటిక్యాల వద్ద ఉన్న లో లెవల్ వంతెనల కారణంగా వర్షాకాలంలో ట్రాఫిక్ ఎల్లప్పుడూ అంతరాయం కలిగిస్తుందని, చల్గల్, సింగారావుపేట, ఇటిక్యాల గ్రామాల వద్ద హైలెవల్ వంతెనల కోసం నిధులు కేటాయించాలని కోరారు. జగన్నాథపూర్ గోదావరి నది ఒడ్డున గ్రామం 100 శాతం గిరిజన గ్రామం గ్రామ ప్రజలు తమ, ప్రతి అవసరం మరియు ఆవశ్యకత కోసం మండల ప్రధాన కార్యాలయమైన రాయికల్ చేరుకోవడానికి దాదాపు 15 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుందని. మండల ప్రధాన కార్యాలయానికి చేరుకోవడానికి వారికి సౌకర్యాన్ని కల్పించడానికి, బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వెళ్లే రహదారిలో రూ.16.20 కోట్ల అంచనా వ్యయంతో హైలెవల్ వంతెనను ప్రతిపాదించారు. ఈ వంతెన గ్రామస్తులకు బోర్నపల్లి ద్వారా రాయికల్ కేంద్రానికి ప్రత్యక్ష రవాణా సౌకర్యాన్ని అందిస్తుందని, ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

## బాంబు పేలుళ్ల నేపథ్యంలో అలర్ట్

**-కమీషనరేట్ పరిధిలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో విస్తృత తనిఖీలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 11 :** ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పోలీసులు అలర్ట్ అయ్యారు.ఈ రోజు పరిధిలోని గోదావరిఖని,రామగుండం,పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట,అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల నేతృత్వంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు నాకబంది నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టారు.జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అదేవిధంగా ప్రధాన చౌరస్తా లతో పాటు వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన వస్తువులను జాగిలాలతో సోదాలు చేశారు. పెద్దపల్లిలో డిసిపి కరుణాకర్ ఏసిపి జి కృష్ణ ఆధ్వర్యంలో భారీ ఎత్తున రైల్వే స్టేషన్లలో బస్టాండ్లలో తనకి చేశారు.ఈ తనిఖీ లలో డీసీపీ, ఏసీపీ లు, ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు బాంబు స్క్వాడ్, జాగిలాల బృందం పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న దంత వైద్యురాలు సృజన



**చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 11 :** వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురు అవార్డులు అందుకోగా అందులో జగిత్యాల జిల్లా నుండి ప్రముఖ దంత వైద్యురాలు సి హెచ్. సృజన ఉండగా ఆమెను పలువురు అభినందించారు. హైదరాబాద్ కు చెందిన ముందడుగు న్యూస్ ఛానెల్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి రాష్ట్రంలో వివిధ రంగాల్లో సేవా చేస్తున్న వారిని గుర్తించగా జగిత్యాల జిల్లాలో వెయ్యికి పైగా ఉచిత దంత వైద్య శిభిరాలు నిర్వహించి మందులు సైతం ఉచితంగా అందించి సామాజిక సేవచేస్తున్న సృజన దంత హాస్పిటల్ వైద్యురాలు సి హెచ్. సృజన కూ అవార్డు అందజేశారు. హైదరాబాద్ లో ప్రముఖుల చేతుల మీదుగా సృజన అవార్డు అందుకున్నారు. డాక్టర్ సృజన అవార్డు అందుకోవడం పట్ల జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుణగరి శ్రీనివాస్,బుగ్గారాం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దూడ చిరంజీవి, ఆముద లింగారెడ్డి, జైపాల్, పాత్రికేయులు నరేందర్ రావు, శ్రీనివాస్ రావు చింత రోజా, బోరగాల్ల లావణ్య, మహేంద్రనాథ్, నక్క సతీష్, జవ్వాజి శంకర్, లక్ష్మణ్, రమణ,కల్లెడ తిరుపతి, తదితరులు అభినందించారు.

## ఇసుక అక్రమ రవాణాకు టెండర్లు

**-చోద్యం చూస్తున్న అధికారులు**

**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 11 :** ఇసుక అక్రమ రవాణాకు బహిరంగగా టెండర్లు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు మల్లాపూర్ మండలంలో చర్చాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్లితే మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో ఇసుక అక్రమ రవాణాకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ వేలం టెండర్లను నిర్వహించినట్టు సమాచారం. కాగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కలిసి సుమారు 6లక్షలకు పైగా వేలం పాటను దక్కించుకున్నట్లు వినిపిస్తున్నా సంబందిత అధికారులు వీడీసీలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాగా మండలంలోని గోదావరి పరివాహక ప్రాంత గ్రామాల్లో సైతం బహిరంగ ఇసుక వేలాలకు ఈ వేలం పాటను ఆదర్శంగా తీసుకొని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వేలం నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# కుల, మత, సామాజిక మార్పు విద్యతోనే సాధ్యం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 :** కుల, మత, సామాజిక మార్పు విద్యతోనే సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలో గొల్లపల్లి రోడ్డులో గల తెలంగాణ మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మైనార్టీ వెల్ఫేర్ డే.నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలకు ఎమ్మెల్యే డా. సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు ప్రైవేట్ కి దీటుగా ఐఐటీ, నీట్ సీట్లు సాధిస్తూ వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారని కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి సేవలు నేటి యువతకు ఆదర్శం కావాలని,విద్యతో పాటే వికాసం ఉంటుందని ప్రతి సునిషి ఏమి సాధించాలి అనుకున్నా విద్య అనే ఆయుధం ఉంటేనే సాధ్యం అవుతుందన్నారు.మైనార్టీ గురుకులాల్లో 25 శాతం హిందూ విద్యార్థులు అవకాశం కల్పిస్తున్నారని,మనది సెక్యులర్ దేశమని,కుల మత సామాజిక మార్పు విద్య తోనే సాధ్యమన్నారు. జాతీయ అక్షరాస్యతలో తెలంగాణ వృద్ధి రేటును సాధిస్తుందని, డైట్ చార్జీలు 40 శాతం కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచడం పట్ల విద్యార్థులకు నాణ్యమైన భోజన, వసతులు కల్పన జరిగిందని, మైనార్టీ శాఖ మంత్రి గా నూతనంగా అజారుద్దీన్ బాధ్యతలు చేపట్టారని, వారిని కలిసి మైనార్టీ గురుకుల పాఠశాల సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెమెంటో అందజేసి, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డా. సంజయ్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుచిత్ర, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఖాన్ జియా, ఖాజం అలీ, షోయేబ్ ఉల్ హాల్, స్వామి రెడ్డి, ప్రభాత్ సింగ్ ఠాగూర్, యం'ఏ ఆరిఫ్, ఫిరోజ్, జమీల్, సయ్యద్ గౌస్, ఫహీం, పుర్కాన్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యనే దేశాభివృద్ధికి మూలం

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 :** విద్య ద్వారానే జ్ఞానం లభిస్తుందని జిల్లా కలెక్టర్ బీ.ఎస్ అత పేర్కొన్నారు.మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ అత సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ మౌలానా అబుల్ కలాం ఆజాద్, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.హింది,అరబిక్,బెంగాలీ. ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని,11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని,దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత పేర్కొన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని. ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ శాఖ అధికారి చిత్రా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మహనీయుల జీవితం స్ఫూర్తిదాయకం

**-నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 :** యువతకు మహనీయుల జీవితం స్ఫూర్తిదాయకమని నిజానూబాద్ ఎంపి ధర్మపురి ఆర్వింద్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీని నిజామాబాద్ ఎంపి ధర్మపురి ఆర్వింద్ జెండా ఊపి ప్రారంభించారు.ఎంపి ఆర్వింద్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్‌పటేల్ చేసిన కృషితోనే నేడు అఖండ భారత దేశం ఐకమత్యంగా ఉందన్నారు. మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకొని స్ఫూర్తి పొందాలన్నారు.ప్రధాని మోడీ పిలుపు మేరకు ప్రతి జిల్లాలో పాదయాత్రలు చేపడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్,ఆర్డీవో మధుసూదన్, డివైఎస్పి జి, రవికుమార్, ఎస్. కేఎస్ఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఏ.ఆశోక్, జగిత్యాల పాదయాత్ర ప్రోగ్రాం కన్వీనర్ పి. శ్రీనివాస్. మేరా యువ భారత్ జగిత్యాల జిల్లా డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం.వెంకట రాంబాబు,మై భారత్ ప్రోగ్రాం అధికారి బి.రవీందర్,ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్, వివిధ కళాశాలల అధ్యాపకులు, అధికారులు,ఎన్సీసీ విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జగిత్యాలలో

# ఎస్సీ ఎస్టీ కోర్టు ఏర్పాటు చేయాలి



**-క్యాంటీన్ నిర్మాణం కొరకు ఎం.పి. లాడ్స్ కింద నిధులు కేటాయించాలి**

**-ఎంపీ అర్వింద్‌ను కోరిన న్యాయవాదులు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 :** జగిత్యాలలో ఎస్సీ ఎస్టీ కోర్టు ఏర్పాటు, క్యాంటీన్ నిర్మాణం కొరకు ఎం.పి.లాడ్స్ కింద నిధులు కేటాయించాలని నిజామాబాద్ ఎం.పి. ధర్మపురి అరవింద్‌కు జగిత్యాల న్యాయవాదులు వినతిపత్రం సమర్పించారు.బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ రాచకొండ శ్రీరా ములు ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాలకు విచ్చేసిన ఎంపీ అరవింద న్యాయవాదులు అందె మారుతి,మారిశెట్టి ప్రతాప్, బండ భాస్కర్ రెడ్డి, జి.రాజన్న, ఎ.రామచంద్రం,ఎర్ర నర్సయ్య,పి. సత్యనారాయణ, చిత్తారి మల్లయ్య, తుమ్మనపల్లి రమేశ్,మ్యాదరి అశోక్, కె.సురేశ్,జున్ను రాజేందర్, టి.వి. నర్సింహారెడ్డి తదితర న్యాయ వాదులు నిజామాబాద్ ఎం.పి.ధర్మపురి అరవింద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు

# జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు



**-భద్రత చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు**

**-పోలీసు జగిలాలు, బాంబ్ డిస్పోజల్ టీంలతో ప్రత్యేక తనిఖీలు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 :** దేశవ్యాప్తంగా కేంద్ర హెూం శాఖ హై అలర్ట్ ప్రకటించిన నేపద్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లు, జన సమూహం ఎక్కువగా ఉండే పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్,పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలో భాగంగా అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మట్లాడుతూ ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయని అన్నారు. హై అలర్ట్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు కనిపించిన సందర్భంలో వెంటనే సమీప పోలీస్ స్టేషన్, లేదా 100 నెంబర్ కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణలో తగిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ తెలిపారు.

